RNI NO: APTEL/26/A5325
www.mahinewsindia.com
# మహి న్యూస్
MAHI NEWS
Epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 76 ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 4 వెల రూ. 2 గురువారం -03 - సెప్టెంబర్ - 2026
Published From :Chittoor circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని
# పెన్షన్లకు ఖర్చు చేశాం

**మొగల్తూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**

- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి తిరుగులేదు.. అందుకే ఆ పార్టీ భయపడుతోంది: మొగల్తూరులో చంద్రబాబు
- ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆగ్రహం
- ఏకగ్రీవాలను ప్రభుత్వమే ప్రోత్సహించిందని వెల్లడి
- కానీ ఏకగ్రీవం అయితే టికెట్ ఇవ్వబోమని గొడ్డలి పార్టీ బెదిరిస్తోందని విమర్శలు
- రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.




రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు పింఛన్లు మిగతా 2లో

# ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

- నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది.
- ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు.



కఠ్మాండు: నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మిగతా 2లో

## ఇంత దౌర్జన్యమా?
# పుష్పశ్రీవాణి కన్నీళ్లు



- మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు.
- గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు.

మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. మిగతా 2లో

# ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి



- వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు: మంత్రి పొన్నం
- సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా 2లో

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!

- యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (డిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
- కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార ఎసంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు



యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల మిగతా 2లో

## వెయ్యి రోజుల కాంగ్రెస్
# పాలన ప్రజా వంచనే



- రైతులు, నిరుద్యోగులకు ద్రోహం
- ఉద్యోగులు, విద్యార్థుల రోదన
- డిక్లరేషన్ల పేరుతో మోసం

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకున్న వెయ్యి రోజుల పాలన ప్రజా పాలన కాదని, అది ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను దయనీయ స్థితిలోకి నెట్టారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఈ రోజుల వెయ్యి పాలన ప్రజలకు ఏమి ఇచ్చిందో పరిశీలిస్తే నేడు తెలంగాణ అత్యంత ఆందోళనకరమైన, మిగతా 2లో

## చొక్కా పట్టుకుని కొట్టారు..
## విజయసాయిపై సజ్జల దాడి నిజమే



- విజయసాయిరెడ్డిపై సజ్జల దాడి నిజమేనని ధ్రువీకరించిన కోటంరెడ్డి
- మంగళగిరి ప్లీనరీలో స్టేజీ పక్కన ఘటన జరిగిందని వెల్లడి
- చొక్కా పట్టుకుని సజ్జల కొట్టారని సంచలన విషయాల వెల్లడి
- ఈ దాడి గురించి జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని ఆరోపణ

తనపై భౌతిక దాడి జరిగిందంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు నిజమేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధ్రువీకరించారు. 2022లో మంగళగిరిలో జరిగిన వైసీపీ ప్లీనరీ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై దాడి చేశారని, ఈ విషయం అధినేత జగన్‌కు తెలిసినా ఆయన ప్రేక్షకపాత్ర వహించారని మిగతా 2లో

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా
# తీర్చిదిద్దడమే లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుంది**

- హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.
- హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.
- హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది.
- హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు.



హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

## ప్రపంచం తడబడుతున్నా..
# భారత్ దూసుకెళ్తోంది

**తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ 7.8% వృద్ధి**

- వృద్ధి దేశ ఆర్థిక బలానికి నిదర్శనమన్న పవన్
- ప్రపంచ అనిశ్చితిపై భారత్ స్థైర్యం చాటిందని వెల్లడి
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన పవన్ కల్యాణ్
- డిజిటల్ రంగం, మౌలిక వసతుల్లో పురోగతి ఉందని వ్యాఖ్య



భారత్ జీడీపీ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ ఆర్థిక స్థైర్యం, విశ్వాసానికి నిదర్శనమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా 2లో

## ఫీజు' బకాయిలు
## తక్షణం విడుదల చేయాలి



నంది ఎవరో, పంది ఎవరో ప్రజలకు తెలుసు
అసెంబ్లీని స్తంభింపజేస్తాం
ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు.

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా మిగతా 2లో

## పులివెందులలో జగన్ కు
# ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

**శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటన**

- రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్
- తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత
- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిగతా 2లో

## యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!

(దిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారుమధ్యప్రాచ్యంలో సాగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాలు, పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావితమైన వేళ ఈ ప్రాంతీయ కూటమి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమక్షంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.ఉగ్రవాదంపై ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని మనం ఒక్కటై గొంతు విప్పాలి అని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్న అదే సభా ప్రాంగణంలో మోదీ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి సంబంధించిన నిధుల సరఫరా, నియామకాలు, తీవ్రవాద వ్యాప్తి మరియు సురక్షిత స్థావరాలతో (ఋటవ ష్టుజవఅం) కూడిన మొత్తం వ్యవస్థను మనం పూర్తిగా మట్టుబెట్టాలి అని పునరుద్ఘాటించారు.భారత్‌పై దాడులకు ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇచ్చే పాకిస్తాన్ విధానాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడికి నిరసనగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' ద్వారా తీవ్రమైన తిరుగుబాటు దాడులు చేసింది. భారతీయ క్రూయిజ్ క్షిపణులు మరియు డ్రోన్లు పాకిస్తాన్ భూభాగంలో ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరాలను, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన విషయం విదితమేయుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (దిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ (రాజూ) శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు. టిబెట్ సరిహద్దులో బుధవారం సంభవించిన భీకర వరద సాధారణ సంఘటన కాదని, ఇది పూర్తిగా వాతావరణ మార్పుల వల్ల సంభవించినదని ఆయన పేర్కొన్నారు. ఒక సోషల్ మీడియాలో పోస్ట్‌లో ఆయన.. అంతర్జాతీయ స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిమాలయ ప్రాంతంలో మంచు, హిమపాతం కారణంగా సంభవించిన అతిపెద్ద ప్రకృతి వైపరీత్యాల్లో ఇది ఒకటని ఆయన అభివర్ణించారు.కాగా జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో వందలాది మంది కార్మికులు చిక్కుకుని ఉండవచ్చనే అనుమానంతో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశారని ప్రధాని తెలిపారు. ఈ సహాయక చర్యల్లో కొందరు విదేశీ నిపుణులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. వరదల కారణంగా నేపాల్‌లో ఇప్పటివరకు 900 మందికి పైగా మరణించినట్లు అధికారికంగా నిర్ధారణ అయింది. సుమారు 4,000 మంది ఆచూకీ గల్లంతైంది. రసువాలో ఏర్పడిన ఒక హిమ సరస్సు పరిమాణం క్రమంగా పెరుగుతుండటంతో అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రస్తుతం సహాయక చర్యలపైనే పూర్తి దృష్టి సారించిందని ప్రధాన వెల్లడించారు.నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ మంగళవారం ఉదయం అందించిన సమాచారం ప్రకారం, భోటేకోషి వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 987కి చేరింది. ఇంకా 3,916 మంది ఆచూకీ గల్లంతైనట్లు ప్రవక్త శాంతి మహత్ తెలిపారు. సోమవారం ఉదయం వరకు 2,500 మందికి పైగా గల్లంతయినట్లు చూపిన గణాంకాలు, మధ్యాహ్నానికి అకస్మాత్తుగా 4,200 దాటాయి. క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందడంలో ఆలస్యం కావడం వల్లే ఈ హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయని అధికారులు స్పష్టం చేశారు. మృతదేహాలు దొరికినప్పటికీ చాలా వరకు ఇంకా గుర్తింపు (సనాఖత్) కాలేదని, దీనివల్ల మృతులు మరియు గల్లంతైన వారి సంఖ్యలో కొన్నిసార్లు పునరావృతం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వంచనే

దయనీయమైన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది అన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలు, గ్యారెంటీలలో ఇప్పటివరకు అమలైనవి ఎన్ని నెరవేర్చిన హామీలు ఏవి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నిలదీశారు.రుణమాఫీకి 40,000 కోట్లు అవసరమైతే కేవలం 18,000 కోట్లతో చేతులు దులుపుకున్నారని, రైతు భరోసాను 15,000 నుంచి 12,000 కు తగ్గించి బకాయిలు పెట్టారని మండిపడ్డారు. కౌలు రైతుల సమస్యలు పట్టించుకోలేదని, 500 ధాన్యం బోనస్ హామీ అమల్లోకి రాలేదని పేర్కొన్నారు. మొదటి 100 రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,000 ఉద్యోగాలతో యువతను మోసం చేశారని రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత స్కూటర్లు, మహిళలకు 2,500 సాయం, పసిడి హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు ఇవ్వకపోగా, పీఆర్సీ అమలును నిర్లక్ష్యం చేశారన్నారు. సుమారు 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టడంతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ సంక్షేమం అన్నారు, ఎస్సీ డిక్లరేషన్ అన్నారు, రైతు డిక్లరేషన్ అన్నారు.. సమాజంలోని అన్ని వర్గాలకు కొండంత ఆశలు చూపించారు. ఆ డిక్లరేషన్లు, కమిట్‌మెంట్లు ఇప్పుడు ఎక్కడికి పోయాయని నిలదీశారు.ఈ 1,000 రోజుల్లో ప్రజలకు మీరు చెప్పింది 1,000 అబద్ధాలు మాత్రమే. ఇది ప్రజా పాలనః కాదు.. ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని అన్నారు.నగర ప్రజలను భయాందోళనలకు గురిచేయడానికి హైడ్రా, అనిశ్చితికి హిల్ట్, కొత్త పన్నుల వసూళ్లకు క్యూర్ తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైందని, ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఎమర్జెన్సీ వాతావరణాన్ని గుర్తు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే నాణేనికి రెండు ముఖాలని అభివర్ణించిన ఆయన తమపై అక్రమ కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా, అరెస్టులు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ దాడుల సంస్కృతికి భిన్నంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, ప్రజలను ఏకం చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ నిరంతరం పోరాటం సాగిస్తుందని రామచందర్‌రావు స్పష్టం చేశారు.

### చొక్కా పట్టుకుని కొట్టారు.. విజయసాయిపై సజ్జల దాడి నిజమే

విజయసాయిరెడ్డి ఇటీవల ఓ బహిరంగ లేఖలో ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సజ్జల నేరుగా స్పందించనప్పటికీ, అప్పట్లో వైసీపీలో ఉన్న కోటంరెడ్డి ఈ ఘటనపై స్పందించి కీలక విషయాలు బయటపెట్టారు.మంగళగిరి ప్లీనరీలో వేదికపై ఎవరితో మాట్లాడించాలనే అంశంపై విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని కోటంరెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే స్టేజీ పక్కన ఉన్న రెస్ట్‌రూమ్‌లోకి విజయసాయిరెడ్డిని తీసుకెళ్లిన సజ్జల, ఆయన చొక్కా పట్టుకుని కొట్టారని కోటంరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అయితే, విజయసాయిరెడ్డి ఎందుకో తిరిగి దాడి చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనతో విజయసాయిరెడ్డి ఆరోపణలకు బలం చేకూరినట్లయింది. విలేకరుల సమావేశంలో మాట్లాడిన కోటంరెడ్డి, విజయసాయిరెడ్డి పేర్కొన్నట్లుగానే ఈ దాడి జరిగిందని స్పష్టం చేశారు.వైసీపీలో తనకు 72 అవమానాలు జరిగాయని విజయసాయిరెడ్డి చెబుతున్నారని, తనకు తెలిసి మరో అవమానం కూడా జరిగిందని కోటంరెడ్డి గుర్తుచేశారు. విజయసాయిరెడ్డి ఒకసారి తాళ్లపూడికి వచ్చినప్పుడు, కాకుపల్లి సెంటర్‌లో ఆయనకు వాహనాలతో ఘనస్వాగతం పలికారని, ఈ విషయం తెలుసుకున్న సజ్జల ఆయన్ను ఫోన్‌లో తీవ్ర పదజాలంతో దూషించారని కూడా కోటంరెడ్డి వివరించారు. ఈ పరిణామాలు పార్టీలో విజయసాయిరెడ్డి ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు సజ్జల వర్గం ప్రయత్నించిందన్న వాదనలకు బలం చేకూరుస్తున్నాయి.2019లో వైసీపీ తరపున నెల్లూరు రూరల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకత్వంతో విభేదించి 2023లో వైసీపీని వీడారు. అనంతరం టీడీపీలో చేరి, 2024 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. వైసీపీలో అంతర్గతంగా జరిగిన విషయాలు తెలిసిన వ్యక్తిగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. విజయసాయిరెడ్డి లేఖతో మొదలైన ఈ వివాదం, కోటంరెడ్డి ధ్రువీకరణతో మరింత ముదిరి, వైసీపీ నాయకత్వాన్ని ఇరుకున పెట్టేలా మారింది.

## ఇంత దౌర్జన్యమా? పుష్పశ్రీవాణి కన్నీళ్లు

గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు. పోలీసుల వ్యవహరించిన తీరుపై మాజీ డిప్యూటీ సీఎం కన్నీరు పెట్టుకున్నారు.విశాఖ జిల్లా మారికవలస గురుకులం దగ్గర ఆందోళన కొనసాగుతోంది. తల్లిదండ్రులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రులు పుష్పశ్రీవాణి, బాలరాజు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పుష్పశ్రీవాణి, బాలరాజును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శ్రీవాణి అరెస్టు సమయంలో మాజీ డిప్యూటీ సీఎం అనే గౌరవం లేకుండా పోలీసులు వ్యవహరించారు. వాహనం ఎక్కించే సమయంలో పోలీసులు.. చీర పట్టుకొని లాగారు. పోలీసులు తీరుపై పుష్పశ్రీవాణి మండిపడ్డారు. మర్యాద లేకుండా వ్యవహరించవద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్ తరలింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని గిరిజన హాస్టల్ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు వైఎస్సార్‌సీపీ నేతల మద్దతు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ నేతలు కుంభా రవిబాబు, శోభా స్వాతి రోడ్డుపై బైఠాయించారు. గిరిజన హాస్టల్‌కు వచ్చే అన్ని మార్గాలో పోలీసులు బారికేడ్లు పెట్టి వాహనాలను అడ్డుకుంటున్నారు.

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి

ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. వెయ్యి రోజుల పాలలో ఆర్టీసీలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాల బస్ భవన్?లో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రయాణికులకు వసతులు, ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

అక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. ాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. **MIT**, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యా యని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు . హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయి. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది. హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు. విద్యా కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ఉమ్మడి పరిశోధనలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు మరియు వివిధ రంగాల నిపుణుల కోసం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి విద్యా కేంద్రంగా మార్చడంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయాలన్న మా లక్ష్యానికి ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థల మద్దతు లభించడం, అవి భాగస్వామ్యం వహించడానికి ముందుకు రావడం పట్ల నేను గర్వపడుతున్నాను మరియు సంతోషిస్తున్నాను,” అని ముఖ్యమంత్రి అన్నారు. యువతకు నైపుణ్యాలు, క్రీడలు మరియు విద్యను అందించడం ద్వారా వారిని ఏ ప్రపంచ స్థాయి సవాలునైనా ఎదుర్కొనేలా అత్యుత్తమ అర్హత కలిగిన వారిగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఆశయం మరియు కృషి అని ఆయన పేర్కొన్నారు. గత నెలలో యూకే లో పర్యటించిన ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, (లండన్), ఇంపీరియల్ కాలేజ్, లండన్ బిజినెస్ స్కూల్ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రతినిధులతో జరిపిన సమావేశాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. “అదేవిధంగా, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు ఇతర ప్రముఖ 'ఐవీ లీగ్' అలాగే అమెరికన్ విద్యాసంస్థలతో మా సమావేశాలు సానుకూలంగా సాగాయి. దీనివల్ల మన యువతకు ఇక్కడే హైదరాబాద్‌లో అటువంటి ప్రపంచ స్థాయి అత్యుత్తమ విద్యాసంస్థల నుండి విద్యను పొందే అవకాశం లభిస్తుంది,” అని ఆయన అన్నారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 24న యూకే నుండి తిరిగి వచ్చారు. అయితే, ఆయనతో వెళ్లిన ప్రతినిధి బృందం మాత్రం అమెరికా పర్యటనను కొనసాగించింది. ప్రముఖ విశ్వవిద్యాలయాలు మరియు క్రీడా అకాడమీలతో సహకారాన్ని పెంపొందించుకోవడం, అలాగే పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా యూకే మరియు అమెరికా దేశాలలో తన పర్యటన సాగిందని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 7, 8 మరియు 9 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్' కు పెట్టుబడిదారులను ఆహ్వానించడం కూడా ఈ పర్యటన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన కుటుంబం నుంచి ఒక్కరైనా ఉన్నారా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలో కొందరు కలిసి రూ. లక్ష కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ఈ వెయ్యి రోజుల్లో వేతనంగా రూ. 1.24 కోట్లు, వాహనాలు, సెక్యూరిటీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 21 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు.

## మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని పెన్షన్లకు ఖర్చు చేశాం

అందజేసి ప్రసంగించారు. చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతోనే గొడ్డలి పార్టీ కోర్టుల్లో కేసులు వేస్తూ ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు.స్థానిక ప్రభుత్వాలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అవి లేకపోతే కేంద్రం నుంచి నిధులు కూడా రావని చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు సర్పంచులు, వార్డు సభ్యులు ఉండటం ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో గొడవలు కాదని, ఐకమత్యమే ముఖ్యమని, అందుకే ఏకగ్రీవాలను తమ ప్రభుత్వం ప్రోత్సహించిందని గుర్తుచేశారు. కానీ గొడ్డలి పార్టీ నాయకులు మాత్రం ఏకగ్రీవం అయితే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వమని బెదిరిస్తున్నారని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి తగ్గించిన ఆ పార్టీ, ఇప్పుడు తాము తిరిగి రిజర్వేషన్లు అమలు చేస్తుంటే కోర్టులకు వెళ్లి అడ్డుపడిందని మండిపడ్డారు. ఓటర్ల జాబితా సవరణ పూర్తయ్యే వరకు ఎన్నికలు వద్దంటూ కేసులు వేయడమే వారి ఓటమి భయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయారాం-గయారాం రాజకీయాలకు తెరదించుతూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో ఐదేళ్ల కాలానికి తాము తీసుకొచ్చామని వివరించారు.31 ఏళ్ల క్రితం ఇదే రోజున తాను తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశానని గుర్తు చేసుకున్న చంద్రబాబు, అప్పటి నుంచి ప్రజా చైతన్యం కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తూనే ఉన్నానని తెలిపారు. 2019 తర్వాత విధ్వంసమైన రాష్ట్రాన్ని, మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, కేంద్ర సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్‌గా సమర్థవంతమైన పాలన అందిస్తున్నామని చెప్పారు. కేవలం రెండేళ్లలో సంక్షేమం కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని, ఎన్టీఆర్ భరోసా కింద రూ.73,507 కోట్లను పేదలకు అందించామని తెలిపారు. బటన్ నొక్కడం కాదని, ఇంటింటికీ వెళ్లి గౌరవంగా పెన్షన్ అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు.మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని, డ్వాక్రా సంఘాలతో పొదుపు ఉద్యమానికి నాంది పలికి వారిని ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. దీపం 2.0 ద్వారా ఏటా మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దశాబ్దాల కలకు సాకారం చేశామని పేర్కొన్నారు.అభివృద్ధి విషయంలోనూ తమ ప్రభుత్వం పరుగులు పెడుతోందని చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు నీరందించామని, నల్లమల కొండల్లో సొరంగాలు తవ్వి మార్కాపురం చెన్నకేశవ స్వామి పాదాలకు శ్రీశైలం జలాలు చేర్చడం తన జీవితంలో మర్చిపోలేని అనుభూతినిచ్చిందని తెలిపారు. త్వరలో గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించి ఆ ప్రాంత చరిత్రను మార్చబోతున్నామని, నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి కష్టాలు తీరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇస్తుంటే, గొడ్డలి పార్టీ 350 కేసులు వేసి అడ్డుకుందని ఆరోపించారు. గత పాలకులు పరిశ్రమలను తరిమికొట్టి యువత భవిష్యత్తును నాశనం చేశారని, అందుకే తాము పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, గొడ్డలి పార్టీ లాంటి కలుషిత రాజకీయాలను ప్రజలు కడిగేయాలని ఆయన పిలుపునిచ్చారు.45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని..అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ కాదన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు.మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్ట్‌లు కట్టవచ్చన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.కొన్ని రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని.. వాటిని మహిళలు నడపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. డ్వాక్రా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా చూస్తామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక సహాయాన్ని ఇవ్వడాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. ఎలాంటి మంచి పనులు చేసినా అడ్డుపడుతున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. ఏజెన్సీలోని పిల్లలకు మెరుగైన విద్య అందిస్తే, ప్రపంచంలోనే మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. వాటన్నింటికీ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. 'ఎంత అడ్డుపడినా నా ఆశయాన్ని ఆపలేరు' అని స్పష్టం చేశారు.డీఎస్సీని అడ్డుకోవడానికి 350 పిటిషన్లు వేశారని.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తే, కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నట్లు వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రపంచం తడబడుతున్నా.. భారత్ దూసుకెళ్తోంది

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, భౌగోళిక ఉద్రిక్తతలు, చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు కొనసాగుతున్నా భారత్ తన బలాన్ని చాటుకుందని పేర్కొన్నారు.ఈ మేరకు పవన్ కల్యాణ్ మంగళవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. జీడీపీ వృద్ధి కేవలం ఒక సంఖ్య కాదని, దేశ ప్రజల సమష్టి శక్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటూ దేశం ముందుకు సాగుతోందన్నారు.2014 నుంచి భారత్ ఆర్థికంగా మరింత బలపడిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. స్వయం సమృద్ధి, డిజిటల్ రంగం, మౌలిక వసతుల అభివృద్ధిలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. యువత పెద్ద కలలు కనడంతో పాటు ఆవిష్కరణలు, వ్యాపారాలు, సాంకేతిక రంగంలో ముందుకు సాగేందుకు అవకాశాలు పెరిగాయని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నా భారత్ అభివృద్ధి పథంలో కొనసాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ వేదికపై దేశానికి విశ్వసనీయత, ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. బలమైన, స్వయం సమృద్ధి, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే దేశంగా 'వికసిత్ భారత్' దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు.. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్.. ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు.ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ.90 కోట్ల నిధులను పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ.10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ.100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ.90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ.10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర చాలా స్పష్టం.. శిలాఫలకం మాత్రమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు.. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరంటూ సీఎం చంద్రబాబుకు చురకలంటించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి.. రైతులకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించాలని హితవు పలికారు. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## పులివెందులలో జగన్ కు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

ప్రజలు వైయస్ జగన్ ను కలిశారువైసీపీ అధినేత జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు చేరుకున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆయన పులివెందుల చేరుకోగా... హెలిప్యాడ్ వద్ద పార్టీ నాయకులు, స్థానిక శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా జగన్ భాకరాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. సొంత నియోజకవర్గం పులివెందులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ రాత్రికి ఆయన పులివెందులలోని తన స్వగృహంలోనే బస చేయనున్నారురేపు ఉదయం 7.45 గంటలకు జగన్ ఇడుపులపాయకు బయల్దేరి వెళతారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు.రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బసచేస్తారు. రెండో తేదీ ఉదయం 7.45కు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. అనంతరం వైఎస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారు.ఇప్పుడు తెలుగుదేశం, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. మంత్రి నారా లోకేశ్.. వైసీపీ అధినేత జగన్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం తెలిసిందే.నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో, “ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి” అంటూ కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. “2024లో వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని ఒక నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇలాంటి ఫేక్ ప్రారంభోత్సవం వైసీపీకే సాధ్యం!'' అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం 2024 మార్చిలో సొరంగాలు పూర్తి చేసిన సందర్భంగా నీటి ప్రవాహం లేకుండానే ప్రారంభోత్సవం జరిపిందని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం నిజంగా నీటిని విడుదల చేసిందని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.కాగా, జగన్ నిన్న ఒక సుదీర్ఘ పోస్ట్‌లో వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కీలకమైన సొరంగాల పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, టీడీపీ హయాంలో పనులు నెమ్మదిగా సాగాయని విమర్శించారు. ఈ పోస్టుకు కౌంటర్‌గానే లోకేశ్ తాజా విమర్శలు చేశారు.సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి, నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. తొలి విడతగా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు చెందిన సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది.ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది.

## ఫీజు' బకాయిలు తక్షణం విడుదల చేయాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత రెండున్నరేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 960గా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఖ్య ప్రస్తుతం 650కి పడిపోయిందని, ఇప్పటికే సుమారు 310 కళాశాలలు మూతపడ్డాయని తెలిపారు. అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందికి 5 నుంచి 10 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ డిగ్రీ ఢ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తమను కలసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆయన హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, కరోనా కష్టకాలంలోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపలేదని, తొమ్మిదిన్నరేళ్లలో రూ.19,500 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు.ఎలక్షన్ మేనిఫెస్టోలో పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని చెప్పి మూడు బడ్జెట్లు మారినా ఇప్పటికీ దాదాపు రూ.10,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ప్రతీ విద్యాసంవత్సరం నిర్ణీత గడువులోగా నిధులు విడుదల చేసేలా శాశ్వత విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తామని హరీష్‌రావు హెచ్చరించారు. 'రేవంత్‌రెడ్డీ.. ఎవరు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారో, ఎవరు నమ్మించి నయవంచన చేశారో రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నువ్వు మాట్లాడిన నంది ఎవరో.. పంది ఎవరో వారికి తెలుసు.. నువ్వు అన్న మాటలకు సమాధానం నీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం' అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మైక్ దొరికిన ప్రతిసారీ కేసీఆర్‌పై అక్కసు వెళ్లగక్కడం దుర్మార్గం అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.పదేండ్లపాటు సాగునీరు, నిరంతర విద్యుత్, రైతుబంధు, సంక్షేమం, సమగ్ర మౌలిక వసతులతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ లాంటి మహానేతపై నోరుపారేసుకోవడం సీఎం రేవంత్‌కు సులభమే కావచ్చు, కానీ ఆయనలా తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేయడం, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపడం వెయ్యి జన్మలెత్తినా అతడి వల్ల కాదని తేల్చిచెప్పారు.

RNI : APTEL/25/A0108
www.themahinews.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక



# నవీ డెంటల్ కేర్ క్లినిక్ ప్రారంభం



కడప మహి న్యూస్ । సెప్టెంబర్ 2:కడప నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన “నవీ డెంటల్ కేర్” దంత వైద్యశాలను బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దంత వైద్యుడు డా. మేరువ వెంకట నవీన్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్, ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందించాలని సూచించారు.

# ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

### కడప ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి మురళి





కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 2 : ఎస్ఐఆర్--2026లో భాగంగా ఓటర్ల జాబితాకు సంబంధించి అందిన దావాలు, అభ్యంతరాలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాలని కడప ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం కడప ఆర్డీఓ కార్యాలయంలో ఎస్ఐఆర్--2026 కార్యక్రమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దావాలు, అభ్యంతరాల స్వీకరణ, విచారణలు, వాటి పరిష్కారం, నోటీసుల జారీ--పంపిణీ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ‘బుక్ ఎ కాల్’, ఎన్‌జీఎస్‌పీ, ఎస్ఐఆర్--2026కు సంబంధించిన కార్యకలాపాల పురోగతిని పరిశీలించారు. దావాలు, అభ్యంతరాలపై నిర్వహించే విచారణలను నిర్ణీత విధానాల ప్రకారం చేపట్టాలని, నోటీసులను సంబంధిత వ్యక్తులకు సకాలంలో అందజేయాలని ఆర్డీఓ సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ఎన్నికల సంబంధిత అంశాలను అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకతతో పాటు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ఆర్డీఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని సహాయ ఎన్నికల నమోదు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన జిల్లా న్యాయమూర్తిని కలిసిన కడప మునిసిపల్ కమిషనర్

### వీధి కుక్కల సమస్యపై చర్యలు తీసుకోవాలని సూచించిన న్యాయమూర్తి



కడప, సెప్టెంబర్ 2 (మహి న్యూస్): కడప జిల్లాకు నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి జి. రామగోపాల్‌ను కడప మునిసిపల్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కడప నగరంలో వీధి కుక్కల సంచారం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. వీధి కుక్కల సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు.అనంతరం నగరానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు పరస్పరం చర్చించారు.

# జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయమూర్తులతో వీడియో కాన్ఫరెన్స్

### రాజీ కాగల కేసులను పరిష్కరించేలా కృషి చేయాలని సూచన



కడప, సెప్టెంబర్ 2 (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై ఉమ్మడి కడప జిల్లా మండల స్థాయి న్యాయమూర్తులతో ముందస్తు సమావేశం నిర్వహించారు.కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం--జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రామగోపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసేందుకు అవకాశం ఉన్న కేసులపై చర్చించారు. ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అలాగే, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యూ.పి. నం.116/2024, తేదీ 26-11-2025 ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలను సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత పరిధిలోని జాతీయ లోక్ అదాలత్ బెంచ్ వద్ద చలానాలను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి కడప జిల్లా మండల స్థాయి న్యాయమూర్తులతో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కం--సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



కడప జిల్లా/ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2 (మహి న్యూస్): అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బుధవారం ఉత్కంఠభరితంగా జరిగింది.ఫైనల్ మ్యాచ్‌లో యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలవగా, ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. విజేతలు, రన్నర్ జట్లకు యువ నాయకులు, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి, నంద్యాల కొండారెడ్డి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, బచ్చల ప్రతాప్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో వేగం, పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత



మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 2: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్మన్ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు.బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రాయోజిత పథకాల అమలును మరింత మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం దిశా కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శాఖల వారీగా పథకాల పురోగతిని సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించాలని, ప్రజా ప్రతినిధులు లేవనెత్తే సమస్యలకు అధికారులు సూటిగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు.ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రంలో తొలిసారిగా దిశా సమావేశం నిర్వహించడం సంతోషకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల సమీకరణ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు గరిష్ట ప్రయోజనం కల్పించడమే సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో నిర్మాణాత్మక చర్చలు జరిపి ప్రజలకు ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ఉపాధి హామీ పనిదినాలను పెంచాలిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షిస్తూ, గత ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో పనిదినాలు తగ్గడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించి, ఉపాధి హామీ పని దినాలను పెంచే విధంగా తగిన కార్యాచరణ నివేదిక అందించాలని అధికారులను ఎంపీ సూచించారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పనిదినాలు తగ్గడానికి కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల్లో మార్పుల కారణంగా తగ్గుదల ఉంటే ఆ వివరాలను స్పష్టంగా నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.జాబ్‌కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాల లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు, అర్హతలను తప్పనిసరిగా పాటించి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో పశుపోషణపై ఆధారపడుతున్న కుటుంబాలకు అందిస్తున్న పశుదాణా నాణ్యత, పంపిణీ, లబ్ధిదారుల ఎంపికపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సూచించిన విధంగా తగిన కార్యాచరణతో మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కరువు నేపథ్యంలో తాగునీరు, సాగునీరు, పశువులకు దాణాకు ప్రాధాన్యతజిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు, పశువులకు దాణా, నీటి కొరత లేకుండా అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు.తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట నీటి సరఫరాను పెంచాలని, ఎంపీ ల్యాడ్స్ నిధులను తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని తెలిపారు.పశువులకు మేత, నీటి కొరత ఏర్పడకుండా అవసరమైన దాణాను అందుబాటులో ఉంచడంతో పాటు పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జల్‌జీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న తాగునీటి పనులు, బిల్లులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. అత్యవసర తాగునీటి పనులకు అనుమతులు, సాంకేతిక పరిశీలనలు, నిధుల విడుదల వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దుప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చే భూసేకరణ, బిల్లుల చెల్లింపులు, కొత్త అనుమతులు, సీఎస్ఆర్ నిధులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.కొన్ని సమస్యలకు పరిపాలనా పరంగా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను అన్వేషించాలని, అవసరమైన చోట వినూత్న విధానాలను అవలంబించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.శాఖల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవినీతి, అక్రమాలకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించేది లేదని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్, పట్టణ గృహ నిర్మాణ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు.పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలాలు కలిగిన అర్హులైన లబ్ధిదారులకు పీఎంఏవై--అర్బన్ 2.0 కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పీఎంఏవై--గ్రామీణ్ 2.0 కింద ప్రతిపాదించిన ఇళ్లకు అర్హత, స్థలాల వివరాలను త్వరగా పూర్తి చేసి మంజూరు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఇళ్ల నిర్మాణాలు 9 నుంచి 12 నెలల్లో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను గుర్తించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.పీలేరు మండలంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న హౌసింగ్ ప్లాట్లను గుర్తించి ఆక్రమణలు, అనధికార లావాదేవీలకు అవకాశం లేకుండా పరిరక్షించాలని సూచించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.

## వ్యవసాయం, ఉద్యాన శాఖలపై సమీక్ష

జిల్లాలో టమాటా పంటపై అధికంగా ఆధారపడుతున్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మార్కెటింగ్, మద్దతు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (ఆవీఖీదీ) తదితర పంటల బీమా పథకాలపై రైతుల్లో అవగాహన పెంచి, ఎక్కువ మంది రైతులు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో రైతులకు పంట నష్టం నుంచి రక్షణ కల్పించేందుకు బీమా పథకాలలో రైతుల భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు.విద్యుత్ సేవల్లో పెండింగ్ దరఖాస్తులకు త్వరిత పరిష్కారంవిద్యుత్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలుపై ఎంపీ సమీక్షించారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద అందిన దరఖాస్తులు, మంజూరైన కనెక్షన్లు, సబ్సిడీ పొందిన లబ్ధిదారుల వివరాలను సమీక్షించి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో దరఖాస్తుదారులు చెల్లించిన తేదీ ఆధారంగా సీనియారిటీ జాబితాను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి మండలంలోని సబ్‌స్టేషన్ స్థాయిలో జాబితాలను సక్రమంగా నిర్వహించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని తెలిపారు.ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే ప్రజా సమస్యలపై వినతులను అధికారులు సీరియస్‌గా పరిగణించి, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఎంపీ స్పష్టం చేశారు. ఎంపీ ల్యాడ్స్ పనుల్లో నాణ్యత, సమయపాలన తప్పనిసరిఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు.ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించిన ప్రతిపాదనలు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిశీలించి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత వినియోగ ధ్రువీకరణ పత్రాలు, పూర్తి ధ్రువీకరణ పత్రాలు, నాణ్యత నియంత్రణ (ఈజ) ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట థర్డ్ పార్టీ క్వాలిటీ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రతి అభివృద్ధి పనిని పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయడం ద్వారా ప్రజలకు సకాలంలో ప్రయోజనం అందుతుందని ఎంపీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఎదిగితేనే సమాజ ప్రగతి..!



జమ్మలమడుగు, మహి న్యూస్ సెప్టెంబరు 2: మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు ఆరోగ్యం, విద్య, భద్రత, సామాజిక అంశాలపై అవగాహన పెంచుకున్నప్పుడే కుటుంబం, గ్రామం, సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.బుధవారం జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డీఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ‘మహిళాబాగు--సంభాషణ’ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో ముఖాముఖి సంభాషించిన కలెక్టర్.. మహిళా ఆరోగ్యం, పోషకాహారం, బాలికల విద్య, బాల్య వివాహాల నివారణ, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి, బ్యాంకు రుణాలు, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా మాట్లాడారు.మహిళల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను అర్హులైన ప్రతి మహిళకు చేరువ చేయడం, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడమే ‘మహిళాబాగు--సంభాషణ’ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

పథకాలు అందడంతో పాటు సద్వినియోగం చేసుకోవాలి..

ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన కుటుంబాలకు దాదాపు అన్ని పథకాలు చేరుతున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో పథకం ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో కొంత అంతరం ఉంటోందన్నారు. ‘మహిళాబాగు--సంభాషణ’ వంటి కార్యక్రమాల ద్వారా ఆ అంతరాన్ని తొలగించి, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చేయడమే లక్ష్యమన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు పొదుపు, బ్యాంకు రుణాలు, సబ్సిడీ రుణాలు, వివిధ జీవనోపాధి కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలకు సుమారు రూ.2,200 కోట్ల రుణాలు అందించగా, వాటి ద్వారా సుమారు రూ.5 వేల కోట్ల మేర ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వివరించారు. తీసుకున్న రుణాలను తిరిగి పెట్టుబడిగా ఉపయోగించుకుని వ్యాపారాన్ని విస్తరించడం ద్వారా మహిళలు కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.చిన్న మొత్తాల రుణాలకు మాత్రమే పరిమితం కాకుండా కుటుంబ సభ్యుల సహకారంతో పెద్ద వ్యాపారాలు, యంత్రాలు, వాహనాలు తదితరాలను కొనుగోలు చేసి ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లోని కుటుంబ సభ్యులకు రుణాలు అందించేందుకు బ్యాంకర్లు కూడా ముందుకు వస్తున్నారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు సొంత కాళ్లపై నిలబడాలి...

మహిళలు కేవలం రుణాలు తీసుకుని తిరిగి చెల్లించే స్థాయిలో కాకుండా, ఆ రుణాలను పెట్టుబడిగా మలచుకుని సొంతంగా నిలబడటంతో పాటు మరో ఇద్దరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని, బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు కూడా మహిళలకు అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మహిళల ఆరోగ్యంపై కుటుంబాల్లో మార్పు రావాలి..

మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ సూచించారు. కుటుంబంలో భర్త, పిల్లలు, అత్తమామలు భోజనం చేసిన తర్వాత మహిళలు భోజనం చేసే పరిస్థితి ఇప్పటికీ అనేక ఇళ్లలో ఉందన్నారు. మహిళలు అందరికంటే ముందుగా లేదా కుటుంబ సభ్యులతో సమానంగా కూర్చొని భోజనం చేయాలని సూచించారు.మహిళలకు అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి పోషకాలు తగిన మోతాదులో అందకపోవడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి, ఆర్థికంగా బలమైన కుటుంబం అనే తేడా లేకుండా మహిళల ఆహారం, ఆరోగ్యానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ప్రతి కుటుంబంలో మార్పు రావాలని, దీనిని ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

బాలికలకు ఉన్నత విద్య అందించాలి...

బాలికలను చిన్న వయసులోనే వివాహం చేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు విడనాడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలికలు చదువుకునే వయసులో వారికి విద్యను అందించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని కోరారు. బాలికలు విద్యలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, జిల్లాలో ఇటీవల సాధించిన ఉన్నత ర్యాంకుల్లో అత్యధికంగా బాలికలే నిలిచారని తెలిపారు.తల్లిదండ్రులు బాలికను భారంగా భావించకుండా, ఆమె భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని సూచించారు. చదువు మధ్యలోనే ఆపి వివాహం చేయడం ద్వారా వారి భవిష్యత్తును పరిమితం చేయరాదన్నారు.

జమ్మలమడుగులో భారీ పెట్టుబడులు.. యువతకు ఉపాధి అవకాశాలు..

జమ్మలమడుగు ప్రాంతం భవిష్యత్తులో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో భారీ పెట్టుబడులతో పరిశ్రమలు, వివిధ ప్రాజెక్టులు రానున్నాయని చెప్పారు. సిమెంట్ పరిశ్రమల విస్తరణ, కొత్త పరిశ్రమలు, ఇంధన ప్రాజెక్టులు, రాయలసీమకు కీలకమైన థీమ్ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు.గండికోటను పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో స్థానికంగా హోటళ్లు, రవాణా, ఆహార, హస్తకళలు, ఇతర సేవా రంగాల్లో వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రానున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత, మహిళలు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

జమ్మలమడుగు ఆసుపత్రిలో అనస్థీషియా వైద్యుని నియమిస్తాం...

జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిలో అనస్థీషియా వైద్యుని నియామకం చేపడతామని వెల్లడిం చారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సిబ్బంది, వైద్య సౌకర్యాల బలోపేతానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యేప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా మహిళలకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అందుతున్న రుణాలు, జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబాలు బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికలకు ఉన్నత విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని, మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య,



ఉపాధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

మహిళా సాధికారతకు డీఆర్డీఏ, మెప్మా నిరంతర సహకారం: పీడీ

డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన కోసం డీఆర్డీఏ, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల సమస్యలను తెలుసుకుని, అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ సేవలు, పథకాలను చేరవేయడం, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.ప్రతి మహిళకు ఆరోగ్యం, ప్రతి బాలికకు విద్య, ప్రతి మహిళకు జీవనోపాధి, ప్రతి కుటుంబానికి స్థిరమైన ఆదాయం, ప్రతి మహిళకు భద్రత, తన హక్కులపై అవగాహన కల్పించే దిశగా అన్ని శాఖలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

మహిళా లబ్ధిదారులకు మెగా చెక్కు పంపిణీ...

కార్యక్రమం ముగింపులో జమ్మలమడుగు పరిధిలో డీఆర్డీఏ, మెప్మా ద్వారా శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు పొందిన మహిళా లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డి కలిసి మెగా చెక్కును అందజేశారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో ‘మన లెక్కలు--మన డబ్బులు’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సంబంధిత పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు.కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, యువ నాయకుడు భూపేష్‌రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, ఎల్‌డీఎం జనార్దన్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, గైనకాలజిస్టు డా. విజయలక్ష్మి, డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## దివంగత ముఖ్యమంత్రి, మహానేత
## డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు.

మహానేత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించిన
పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఎం సునీల్ కుమార్.



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం సెప్టెంబర్ 2: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కరిడివారి పల్లి రోడ్డు సమీపానగల వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి 17వర్ధంతిని పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలు, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ ప్రదాత, అభివృద్ధి విధాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి ఆలోచనల ద్వారా, అందించిన అభివృద్ధి ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎం.బి.కుమార్ రాజా,ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి అంజలి ఘటించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు థామస్, దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి సర్దార్, జిల్లా ట్రేడ్ యునియన్ ఉపాధ్యక్షుడు అన్ను, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు,సుబ్రమణ్యం, త్యాగరాజులు,మునేంద్ర,జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శి సల్మాన్, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు,మాజీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల విప్ హేమచంద్ర, నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడు రెడ్డప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర,మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వాణిప్రియా, బి.సి.సెల్ అధ్యక్షుడు మొగిలీశ్వర్,పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సుబ్రమణ్యం,మాజీ అధ్యక్షుడు జగదీష్, మండల కార్యదర్శులు ఖాదర్,ముబారక్, స్థానిక నాయకులు రాఘవ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, రాజేష్, ఆటో బాబు,హరిప్రసాద్ రెడ్డి,సీమోన్,శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,హరి,పరదేశి, జగదీష్ ,కుమారస్వామి, కరుణాకర్,రఘు,శ్రావణ్, మొగిలి,వంశిక్రిష్ణా రెడ్డి,ప్రశాంత్, యువాన్, అజీత్,తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్
## నిర్వహించిన బంగారుపాళ్యం పోలీసులు.

"సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం ప్రాంతంలో
ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన బంగారుపాళ్యం ఇన్‌స్పెక్టర్ శ్రీ కత్తి శ్రీనివాసులు మరియు సిబ్బంది.



చిత్తూరు జిల్లా/బంగారుపాళ్యం సెప్టెంబర్ 2: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపాళ్యం బస్టాండ్ మరియు మార్కెట్ ప్రాంతంలో బంగారుపాళ్యం ఇన్‌స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు మరియు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేరాల నివారణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, గుర్తు తెలియని వస్తువులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, పోలీసు-ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత బలోపేతం చేసి "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" లక్ష్యాన్ని విజయవంతంగా అమలు చేయగలమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్ ఏఎస్ఐ నరసింహులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే
## పురోగతిని సమీక్షించిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.



పెనగలూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 2 : పెనగలూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సర్వే సహాయ సంచాలకులు మరియు తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు లతో కలిసి గౌరవ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తనిఖీలో భాగంగా పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై సంబంధిత సిబ్బందితో చర్చించారు. పెండింగ్ అంశాలకు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చి, నిర్ణీత వ్యవధిలో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వే పనుల్లో మరింత పురోగతి సాధించేందుకు సిబ్బంది అంతా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. రీసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో అధికారుల పరస్పర సహకారం, కేటాయించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయడం అత్యంత కీలకమని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ఏ మోహన్ బాబుకు
## 1,48,457/ రూపాయలను పంపిణీ చేసిన మండల టిడిపి నేతలు.



చిత్తూరు జిల్లా/బంగారుపాళ్యం-సె ప్టెంబర్ 2: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చీకూరుపల్లి గ్రామానికి చెందిన ఏ. మోహన్ బాబు గుండ్లకట్టమంచి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి వేలూరు నర్వి హాస్పిటల్ లో ఆపరేషన్ చేసుకొని సుమారు సంవత్సరంగా ఇంటికే పరిమితం అయి ఉన్నాడు.ఈ విషయం తెలిసిన స్థానిక నాయకులు మండల టిడిపి గౌరవ అధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు,ఎన్.పి.ధరణి ప్రసాద్ ద్వారా ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ కు తెలిపారు. వెంటనే సీఎం సహాయనిధికి అప్లై చేసుకోవడంతో ఎమ్మెల్యే కలెక్టర్ కు తెలిపి వెంటనే రూ-1,48,457/మంజూరు చేశారు.బుధవారం స్థానిక నాయకులు మోహన్ బాబు ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ నాకు ఈ సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ఏ.రవి,తాజా మాజీ ఉప సర్పంచ్ ఏ.సాంబశివ,సీనియర్ నాయకులు సి.వెంకటేష్,టి.వాసు,ఎం.వెంకటస్వామి, ఏ.ఉమాపతి,సి.జయకుమార్, టి.బాలాజీ,ఆర్.మొగిలి, ఎ. అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతరాజుపేట, రాఘవరాజుపురం గ్రామాల్లో
## జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పర్యటన



తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 02 : రైల్వే కోడూరు మండలానికి చెందిన అనంతరాజుపేట, రాఘవరాజుపురం గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ , సర్వే ఏడీ, రైల్వే కోడూరు తహశీల్దార్, మరియు ఇతర సర్వే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు గ్రామస్తులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, అతుకుబడి పట్టాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆరా తీశారు. ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన తగిన న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం, సంబంధిత భూమి మరియు రెవెన్యూ రికార్డులను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

## జాతీయ భద్రత అడ్వైజర్ బోర్డు మెంబర్ డాక్టర్
## జి సురేష్ రెడ్డి ఈనెల 5 వ తేదీన జిల్లా పర్యటన
## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 02 : జాతీయ భద్రత అడ్వైజర్ బోర్డు మెంబర్ డాక్టర్ జి సురేష్ రెడ్డి ఈనెల 5 వ తేదీన జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన ఎన్సాబ్ మెంబర్ డాక్టర్ జి సురేష్ రెడ్డి, తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తిరుపతి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు కాణిపాకం ఆలయమునకు చేరుకుంటారు. స్వామివారిని దర్శించుకుని కాణిపాకం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటలకు పాలసముద్రం మండలంలో తిరుమల రాజపురం నందు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటల నుండి తిరుమల రాజపురం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి చెన్నైకి బయలుదేరి వెళ్తారు పై ప్రకటనలో తెలిపారు.

## రీ -సర్వేలో తప్పులకు తావివ్వొద్దు

జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 2: రైతులకు శాశ్వత భూహక్కులు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న రీ-సర్వే పనులను కచ్చితత్వంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీడి నెల్లూరు, కార్వేటినగరం, ఎస్ఆర్ పురం, మండలాలలో పలు అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు జీడి నెల్లూరు ఎంఆర్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రీ- సర్వే, సర్వే రికార్డులు, పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ -సర్వేలో ఎటువంటి తప్పులూ దొర్లకుండా క్షేత్రస్థాయిలో సర్వే, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సరిహద్దు వివాదాలకు అవకాశం లేకుండా ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా రీ-సర్వే పనులు పూర్తి చేసి రైతులకు స్పష్టమైన హక్కు పత్రాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రైతుల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని ఆదేశించారు. జీడి నెల్లూరు మండలంలో రిసర్వే పనులు వేగవంతం చేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు మండలంలోని 35 గ్రామాలలో రీసెర్వే పనులు గ్రామ సభ్యులు నిర్వహించి రీ సర్వే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలో ఫేసు 4 కింద బుక్కపట్నం, వేపంజేరి, నందనూరు, గ్రామాలలో రీసెర్వే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఫేస్ 5 కింద తుమగుంద్రం, జీడి నెల్లూరు, బుజ్జి వెజ్ పల్లి నాయన పల్లి, వెజ్ పల్లి గ్రామాలలో రీ సర్వే పనులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు టీమ్ గా ఏర్పడి రీ సర్వే పనులు రెండు రోజుల్లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. సుమారు రెండు వేల ఎకరాలు పెండింగ్లో ఉన్నాయని, తాసిల్దార్ లాగిన్ నుంచి ఆర్డిఓ లాగిన్ కి పంపవలనని సర్వేర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీ.కె. శ్రీనివాసులు, సర్వేయర్ గణేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్.. అభ్యంతరాల స్వీకరణకు
## గడువు 10 వరకు పొడిగింపు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబరు 2 : 'సర్' ప్రక్రియకు సంబంధించి గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఓటర్ల జాబితాపై క్లెయిమ్లు, అభ్యంతరాల దాఖలుకు ఈనెల 10వ తేదీ వరకు అవకాశం లభించింది. గడువు పెంచిన నేపథ్యంలో ఫొటో ఓటరు జాబితాలో పేర్ల వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలున్నా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా పదో తేదీ లోగా క్లెయిమ్లు, అభ్యంతరాలు దాఖలు చేసుకోవచ్చు. వీటిని పరిశీలించి పరిష్కరించేందుకు గతంలో ఈనెల 28వ తేదీ వరకున్న గడువును.. అక్టోబరు 10 వరకు పొడిగించారు. సర్ గడువు పొడిగించిన అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకుని తమ పేర్లు జాబితాల్లో ఉన్నాయో లేవో పరిశీలిం చుకోవాలని అధికారులు సూచించారు. పేరులో తప్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల్లో సమస్యలుంటే నిర్ణీత గడువులోగా క్లెయిమ్లు, అభ్యంతరాలు ఫారాల రూపంలో సమర్పించి సవరించుకోవచ్చన్నారు. పై ప్రకటనలో తెలిపారు.

## కనకాల పేటలో పవన్ కళ్యాణ్ జన్మదినం
## సందర్భంగా ప్రత్యేక పూజలు



యానం, మహి న్యూస్, సెప్టెంబర్ 2: కేంద్ర పాలిత ప్రాంతమైన యానం శివారు కనకాలపేట గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి పవన్ కళ్యాణ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జనసేన సైనికులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడపా శివకృష్ణ,, కనకాల నరసింహామూర్తి,, నామ గోపి, లక్క మన బంగారం, సాధనాల రమేష్, దేవా, అంజి,బాబీ, కాటం శెట్టి శ్రీహరి, చాగంటి రాము,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు
## వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డు



న్యూఢిల్లీ మహి న్యూస్ సెప్టెంబర్ 2: స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డు ఈ సంవత్సరం డా. ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ గడ్డం వివేక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ జయరాం రమేష్, శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి, శ్రీ జి. చిన్నారెడ్డి తదితరులు హాజరై డా. వై.ఎస్.ఆర్‌కు నివాళులర్పించారు. పౌర స్పందన వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ గంగంపల్లి వెంకట శివారెడ్డి సహా అనేక మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం.
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

భారీగా తరలివచ్చిన అభిమానులు..
సీఎం సీఎం అంటూ నినాదాలు.



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 2: తాళ్లరేవు మండలం సుంకర బైపాస్ ప్రధాన కూడలిలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివ టీ పాయింట్ అధినేత, మెగా ఫ్యామిలీ అభిమాని అడబాల శివ పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలతో కార్యక్రమాలను ప్రారంభించిన అభిమానులు అనంతరం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం సుంకర బైపాస్ జంక్షన్‌లో భారీ కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. సాధనాల రమేష్,కనకాల నరసింహ మూర్తి, నున్న అంజి, నామ గోపి, అడపా శివ రామ కృష్ణ, మెడిది రాము, యారంశెట్టి రామ్ కుమార్,కనకాల రాజు,కొమ్మిరెడ్డి బద్రి, నిమ్మకాయల నాయుడు,పెద్దిరెడ్డి ప్రసాద్, మరియు యానాం, సుంకరపాలెం, కనకాలపేట తదితర ప్రాంతాలకు చెందిన పవన్ కళ్యాణ్, మెగా అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల నినాదాలతో బైపాస్ జంక్షన్ సందడిగా మారింది...



## మెగా బ్రదర్స్ పుట్టినరోజులకు సేవా స్ఫూర్తి

పి మల్లవరంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం..



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 2: మెగా బ్రదర్స్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ పుట్టినరోజులను పురస్కరించుకుని తాళ్లరేవు మండల జనసేన పార్టీ నాయకులు, ఆర్ఎంపీ వైద్యులు వి.ఆర్.ఎన్.బి. ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు.తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామంలోని దూళిపూడి గొల్లబాబు కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి హరీష్ మాధుర్ శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైవి రామారావు,ముమ్మిడివరం నియోజకవర్గ నాయకులు చెల్లి అశోక్, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. యువతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు శిబిరంలో రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అత్తిలి బాబురావు, సీనియర్ నాయకులు గుద్దటి జమ్మి, విల్లా విరా, సలాది రాజా, పితాని సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా
## పిఠాపురం లో 365 రోజుల "పిక్ '4' క్రాప్
## -- క్యాన్సర్ నివారణా" కార్యక్రమానికి శ్రీకారం..



పిఠాపురం, మహి న్యూస్, సెప్టెంబర్ 02: ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ప్రజాసేవగా మలుస్తూ, ఆయన స్ఫూర్తితో 'ఆరోగ్య పిఠాపురం' లక్ష్యంగా 365 రోజుల "పిక్ '4' క్రాప్ (పవన్ ఇనిషియేటివ్ కేర్ '4' క్యాన్సర్ రీచ్ అవుట్ ప్రోగ్రామ్)" కార్యక్రమాన్ని బుధవారం పిఠాపురం కుమారపురం గోగుల్ గ్రాండ్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పాడా పీడీ డా.ఎన్.వి.శివరాం ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. డాక్టర్ బుర్రా దివ్య రాజ్ ఆధ్వర్యంలో, డాక్టర్ గన్ని భాస్కరరావు మార్గ దర్శకత్వంలో, డాక్టర్ తరుణ్ పర్యవేక్షణలో పీ4 (జీరో పావర్టీ) భాగస్వామ్యం తో, ఎస్.హెచ్. ఫౌండేషన్, నియో-జి.ఎస్.ఎల్. సంస్థలు ఆసుపత్రులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ..... ప్రజాప్రతినిధుల జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా ఇటువంటి బృహత్తర ప్రజా ఆరోగ్య కార్యక్రమాలుగా మలచడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో తీవ్ర ప్రభావం చూపుతున్న క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి పట్ల ప్రజల్లో ముందస్తు అవగాహనపెంపొందించడం, ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ప్రభుత్వం,యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయం తో పనిచేస్తేనే సంపూర్ణ ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వైద్య నిపుణులకు, నిర్వాహకుల కు జేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్రా దివ్య రాజ్ మాట్లాడుతూ.. గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ "జన్మదినం కేవలం ఒక్క రోజు జరిగే వేడుక మాత్రమే కాదు... ప్రజల కోసం చేసే సేవ మాత్రం నిరంతరం కొనసాగాలనే సంకల్పంతో 'ఆరోగ్య పిఠాపురం' దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. 'పిక్ '4' క్రాప్' ద్వారా ఏడాది పొడవునా పిఠాపురం నియోజకవర్గంలో క్యాన్సర్ పై అవగాహన,నివారణ, ముందస్తు గుర్తింపు లక్ష్యం గా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.అలాగే, పొగాకు, మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి, పరీక్షల్లో వ్యాధి లక్షణాలు ఉన్నవారికి రిఫరల్, తదుపరి వైద్య సేవలు, చికిత్స మార్గ దర్శకత్వాన్ని అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభం సందర్భంగా సాధారణ వైద్యం, ఎముకల వైద్యం, స్త్రీ వైద్యం, దంత వైద్యం, క్యాన్సర్ వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో అవసరమైన రోగులకు ఉచిత పరీక్షలతో పాటు తక్షణ చికిత్స మరియు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ రాజేశ్వరరావు ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరావుపేటలో కోటప్పకొండ
## దేవాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్



నర్సరావుపేట, మహి న్యూస్, సెప్టెంబర్ 2: పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం నర్సరావుపేట సమీపంలోని కోటప్పకొండ దేవాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు వేదపండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు మంత్రి లోకేష్ ను ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి.చంద్రశేఖర్ రావు, సూపరింటెండెంట్ సీహెచ్.శ్రీనివాసరావుతో పాటు పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P.
VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com